The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౮

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) SATURDAY 24-6-33

ఒకవారము తరువాత ప్రాతపత్రిక కోరినచో పంపబడదు. [illegible]

102680

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ ఆషాఢ శు॥౨ శనివారము ౧౯-౬-౧౩౪౨ఫ॥ { సంచిక ౫౫

కాంగ్రెసు జెండాలో తప్పులేదు

—

"జాతీయ పతాకమని చెప్పబడు జెండాను ఎత్తుటగాని, [illegible] సంవత్సరములో ఎత్తిన జెండాను దించుమని పోలీసులు అడిగినప్పుడు దించకుండుటగాని శాసనవిరుద్ధమైన సభయొక్క పనులకు తోడ్పడుట కానేరదు." అని తమ తీర్పులో జెప్పుచు, కలకత్తా హైకోర్టుయొక్క ప్రధానన్యాయమూర్తియగు [illegible] చంద్రఘోషుగారును, న్యాయమూర్తి [illegible] సి. మల్లిక్ గారును కాంగ్రెసు [illegible] నిందితులను విడుదలచేసిరి.

[illegible] జనవరి ౨౬ వ తేదీ స్వాతంత్ర్య [illegible] దినమును జరుపుటకు [illegible] కమిటీవారు [illegible] సంఘమని శాసనము [illegible] జాతీయపతాకమును ఎత్తి స్వాతంత్ర్య దినోత్సవము జరుపవలెనని చిన్న చిన్న కాగితములమీద [illegible] ప్రచురించియుండిరట. అంతట జనవరి ౨౬ వ తేదినాడు పత్రికలను అప్పీలు చేసికొన్న నిందితులు [illegible] తమ యింటిపై జాతీయ పతాకమును ఎత్తిరట. పోలీసువారువచ్చి దించుమని అడిగినను [illegible] పతాకమును వారు దించలేదట. నిందితులు [illegible] చేసిన కార్యము నిరోధమని సమర్థించుచు తాము జెండాను కాంగ్రెసు కమిటీవారి [illegible] యెత్తియుండలేదనియు, యిదివరకు [illegible] జనవరి ౨౬ వ తేది ఒక ఉత్సవదినముగా [illegible] పరిగణించి చేసినట్లే యిప్పుడును జాతీయ [illegible] ఎత్తితిమనియు వాదించిరి.

మేజస్ట్రేటుగారు [illegible] తీర్పు చెప్పుచు స్వాతంత్ర్య దినోత్సవము [illegible] జెండాను ఎత్తి శాసన దూరమైన యొక సంఘమునకు తోడ్పడిరి అని నేరమును ఋజువుచేయుటచేతను నిందితులకు ౧ నెల కఠినశిక్షను రూ ౫౦ ల జరిమానాను విధించిరి. నిందితులు అందుపై సెషన్సు జడ్జిగారికి అప్పీలు చేసిరి. సెషన్సు జడ్జిగారు శిక్షను రద్దుచేసి జరిమానామాత్రము మార్చియుంచిరి. మరల నిందితులు హైకోర్టునకు అప్పీలుచేయగా హైకోర్టువారు నేరమేలేదని తీర్పుచెప్పి శిక్షను రద్దుచేసిరి.

—

అండమానులో ఖైదీల స్థితి

—

జూను ౨౦ వ తేదీనాడు సిమ్లానుండి ఈ విధముగ ఒక ప్రకటన వెడలినది:—

"జూను ౧౬ వ తేదీనాడు [illegible] అండమానుదీవి [illegible] ప్రకటించిన [illegible] నిరాహార దీక్షగావించి [illegible] యొక్క స్థితి [illegible] ప్రమాదకరముగా [illegible] చెప్పినది. ఇందులో [illegible] కలదు. జూను [illegible] వ తేదీనాడు ప్రకటించిన కమ్యూనికలో [illegible] భయంకరమగునట్లు అందోళన కలిగించునట్టి ఆరోగ్యస్థితి అప్పట్లో అవటు ఎవరికిగాని లేదని తెలిపియున్నారు. మరల జూను ౧౮ వ తేదీనాడు చీఫ్ కమిషనరుగారి వద్దనుండి తంతివార్త వచ్చెను. దాని ప్రకారము ఒక్క ఖైదీకి [illegible] తర్వాత నవ్వు ఊపిరితిత్తుల చిక్కు కలిగినట్లును, ఆతనిస్థితి కొద్ది భయమునుమాత్రమే కల్గించినట్లును తెలియుచున్నది. ఇప్పుడు అతనికి [illegible] మియులేదు. ఈమధ్యనే తెలుపబడిన పద్ధతి ననుసరించి చీఫ్ కమిషనరు ఈవిషయమును ఖైదీల బంధువులకు తెలిపెను. మరల జూను ౧౯ నాడు ఒక తంతివార్త వచ్చెను. పైజెప్పిన ఖైదీయొక్క స్థితి బాగగుచున్నట్లు చీఫ్ కమిషనరు గుండులో తెలిపెను. భయమును కలిగించునట్టి స్థితిలోయుండు ఖైదీ యిప్పుడెవరునుగాని లేరు."

—

కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు

—

కాంగ్రెసు కర్తవ్య విషయమునుగూర్చి చర్చ చేయుటకై కాంగ్రెసు వర్కింగు కమిటీసభ్యులను [illegible] చేయుచున్నారు. ౧౯౩౧వ సంవత్సరములో కరాచీలో సమావేశమైన కాంగ్రెసు మహాసభలో ఎన్నుకొనబడిన వర్కింగు కమిటీ సభ్యులు ౧౫ మంది. వారిలో ౯ మంది యిపుడు [illegible] నున్నారు. మిగిలిన ఆరుగురిలో సర్దార్ [illegible] లేరు. మిగిలిన యిద్దరు, అనగా, [illegible] జె. యం. సేనగుప్తగారు [illegible] (సంఘము), [illegible] మాత్రము స్వేచ్ఛగలిగియున్నారు. [illegible] లోయున్న సభ్యులెవ్వరనగా— వల్లభాయి పటేలు, పండిత జవహర్లాలు, రాజేంద్రప్రసాదు, జె. యం. [illegible]. [illegible] యున్న సభ్యులెవ్వరనగా— [illegible], అన్సే, [illegible], [illegible], [illegible], మౌలానా [illegible], సయ్యద్ మహమూదు, సేఠ్ జమ్నాలాల్ బజాజ్, సర్దార్ [illegible].

—

ఏడెను పాలనలో మార్పు

జూను ౧౯ వ తేదినాటి యొక ప్రకటన ద్వారా ఇండియా ప్రభుత్వపు విదేశాంగ రాజకీయ శాఖవారిట్లు ప్రకటించుచున్నారు.

ఏడెను ప్రాంతములను ఇండియా ప్రభుత్వమునుండి బ్రిటిషు ప్రభుత్వమునకు మార్చుటంగూర్చి ఏడెనువాసులవంటివారు భారతదేశములో వివిధ సంఘములనుండియు అభిప్రాయములు బ్రిటిషు ప్రభుత్వమున కందజేయబడినవి. రాబోవు రాజకీయ సంస్కరణముల సందర్భమున ఈవిషయమును బ్రిటిషు ప్రభుత్వమువారును, ఇండియా ప్రభుత్వమువారును పర్యాలోచించుచున్నారు. రాబోవు అసెంబ్లీ, స్టేటుకౌన్సిలు సమావేశములలో యీవిషయమును సమగ్రముగా చర్చించుట కవకాశ మొసంగబడును. కాని యీలోపుగా ఏడెను పాలనమును మార్చవలసిన కారణములు, తరువాత ఏడెను పరిపాలన మెట్లుండునదియు ముందుగా తెలియజేసినచో, విషయ మాలోచించువారికి సులువగును. ఏడెను భారతదేశమునకు చాలాదూరమైన భూభాగము. అందువలన రాబోవు ఫెడరేషనులో దీనికంత ఉచితస్థానము లేదు. ఇదివరకు నుండియే ఏడెనులో బ్రిటిషు సామ్రాజ్యాధికారము కొంత కలదు ఏడెను రక్షిత రాజ్యముగూడ భారతహస్తముల నుండి జారిపోవుచున్నది. అరక్షిత రాజ్యములతో ఏడెను సంబంధముతప్పనిది.

ఈ కారణముల వలన మార్పు అపేక్షింపదగినది ఏడెను హిందూదేశమునుండి విడబడుచో బ్రిటిషు ప్రభుత్వమువారు క్రింది షరతులు విధింప దలపెట్టియున్నారు.

౧. ఏడెనులో రాజకీయ సైనిక నిర్వాహకమునకు ఇండియా యిప్పుడు పెట్టుకొనుచున్న ౧౪ లక్ష రూపాయలు లేక ౨౦ లక్షల రూపాయలు యికముందు పెట్టుకొనవలసి యుండదు.

౨. కేసులలో బొంబాయి హైకోర్టుకు అపీలుచేసికొనుట కవకాశముండును.

౩. ఇకముందు గూడ, అసాంతర్జాతిక సందర్భములో తప్ప, సామాన్యముగా ఏడెనును ఫ్రీపోర్టుగానే బ్రిటిషు ప్రభుత్వమువారు కేర్పాటు చేసెదరు. ప్రత్యేకము ఫ్రీపోర్టుగా నుండుటచే ఏడెను పాలకుల కేదాయముగూడ.

౪. ఇప్పటి పాలనా సౌలభ్యమునే ఇకముందును కొనసాగించెదరు. అత్యవసరమైనదప్ప క్రొత్తపన్నులు విధింపరు.

౫. ఏడెను ఉద్యోగములందు ఇప్పుడున్న భారతీయుల దామాషాను తగ్గించి తీసివేయుటకు మారుబాటు చేయరు.

౬. జాతిభేదము పాటించి, జాతులను వేరుచేయు శాసనాలేమియు గావింపరు.

స్త్రీలకు ప్రత్యేక రక్షణలు వద్దు

శ్రీమతి డా॥ ముత్తులక్ష్మిరెడ్డిగారి ప్రకటనము

శ్రీమతి డా॥ ముత్తులక్ష్మిరెడ్డిగారు యిట్లు పత్రికలలో ప్రకటన గావించుచున్నారు:—

స్త్రీలవోటింగు హక్కులను గూర్చియు భావి భారత రాజ్యాంగములలో వారిస్థితి గూర్చియు బొంబాయిలో సమావేశమైన కమిటీయొక్క సాక్ష్యమిచ్చుటకు బొంబాయిలో మార్చి ౨౧, ౨౨ తారీఖులలో నేను అఖిలభారత మహిళా సమాజముల వారిచే ఎన్నుకొనబడియుంటిని. అప్పటినుండియు జాయింటు కమిటీయెదుట తమ యభిప్రాయములను ప్రకటించవలసినదని దేశమునందలి అన్ని భాగములనుండియు నాకో కోరికలు కోరుచు తంతివార్తలు వచ్చినవి. లేఖలను వ్రాసినారు. దేశములో అన్ని పార్టీలవారి సహకారము, ముఖ్యముగా కాంగ్రెసుపార్టీతో ఒప్పందములేని భావి రాజ్యాంగసమస్య పరిష్కారము కానేరదని నేను నమ్ముచున్నాను. సోదరీమణుల కోరిక నంగీకరించి కమిటీయెదుట సాక్ష్యమిచ్చుటకు నిర్ణయించుకొంటిని. భారతదేశమునందలి స్త్రీలు సాంఘిక పక్షపాతమునకు ప్రతీకారమునియు, నూతన రాజ్యాంగవిధానములో స్త్రీలకు ప్రత్యేకరక్షణ లేమియు నుండ నక్కరలేదనియు, నూతన రాజ్యాంగమునందు స్త్రీలకు పురుషులకు సమానత్వముండవలెననియు, పురుషులు నా యాచార శృంఖలము ల్నిరువది. జాడ్యులకు పాటుపడవలెను స్త్రీల ఆధారముగా నివిన్నలు కలుగజేయవలెననియు నిట్టియుక్తము తెలుపుటకై నేను వెళ్ళుచున్నాను.

భారతీయుల విదేశవాసము

ప్రభుత్వ ప్రకటనము

సిమ్లా జూన్ 15:—

"ఇండియానుండియు, దక్షిణాఫ్రికానుండియు వచ్చుచున్న భారతీయులకు విదేశములలో జనావాసముల నేర్పరచుటనుగూర్చి ఇండియాదొరతనమువారు, దక్షిణాఫ్రికా దొరతనమువారితోడ్పాటుతో 1932 లో కేప్టవునులో జరిగిన సభలో ఇండియా ప్రభుత్వ ప్రతినిధులను దక్షిణాఫ్రికా ప్రభుత్వ ప్రతినిధులును గూడ నంగీకరించిరి. దీనినిగూర్చి దక్షిణాఫ్రికాలో ప్రారంభ విచారణ చేయునిమిత్తము ఒక సంఘము నేర్పరచుటకు దక్షిణాఫ్రికా దొరతనమువారిప్పుడు నిశ్చయించిరి. ఏయే దేశములలో రాజకీయ ఆర్థిక పరిస్థితులును కాలమానమును అనుకూలముగా నుండునదియును భారతీయులలో నెంతమంది ఆదేశములలో నుండ వీలగునదియును యీసంఘమువారు తెలియజేయవలెను. జోహాన్సుబర్గు, కానుకటి ప్రధానమంత్రి జేమ్సుయంగు, పార్లమెంటు సభ్యుడు జి. హీటను నికలసు, ఇమిగ్రేషను కమీషనరు పి. ఎఫ్. కినుకెయిడుగార్లు సంఘసభ్యులుగా నియమింపబడిరి. దక్షిణాఫ్రికా భారతీయులలో నొకరుగూడ నీసంఘమున పాల్గొనుట కాహ్వానింపబడుదురు. ఈ సంఘమువారు తమ నివేదికను దక్షిణాఫ్రికా దొరతనమునకు పంపెదరు. వారు దాని ప్రతిని యిండియా దొరతనమువారికి పంపెదరు. ఇండియా దొరతనమువారు దీనినిగూర్చి ఆలోచించునవరకును దక్షిణాఫ్రికాదొరతనమువారేమియును నిర్ణయించరు. దక్షిణాఫ్రికాలో నున్న ఇండియా దొరతనమువారి ఏజంటును ఆతని సిబ్బందియును యీవిషయమున దక్షిణాఫ్రికా దొరతనమువారికిని ఉపసంఘమువారికిని యిష్టాగోష్ఠిగా చేయదగిన సహాయమును చేసెదరని యిప్పుడు యిండియా దొరతనమువారు యూనియను దొరతనమువారికి వ్రాసిరి." (అ. ప్రె.)

భారత సైన్యపు చిత్తుచట్టము

సిమ్లా జూన్ 15:—

భారత సైన్య విస్తీర్ణమునకై ఒక బిల్లును ఇండియా ప్రభుత్వము పునరుద్ధరించుటకు నెలపెట్టియున్నది. ప్రజాభిప్రాయము దానిని సుముఖముగనున్నచో, రాబోవు సెప్టెంబరు సమావేశములోనో, లేదా నవంబరు ప్రత్యేక సమావేశములోనో శాసనసభయందు ప్రవేశపెట్టెదరు.

౧౯౩౭ లో ఈవిషయమై ప్రభుత్వము బిల్లు తెచ్చెనుగాని, అసెంబ్లివారు ఆసైన్యముపై శాసనసభ కధికార ముండదను కారణమున దానిని నిరాకరించిరి. ఇప్పుడు ప్రభుత్వము తేనున్న బిల్లు పూర్వపుదానికన్న మెరుగుగా నుండునని తలచుచున్నారు.

భారత శాసనసభలకు దీర్ఘాయువు

కామన్సులో చర్చ

లండన్ జూన్ ౧౫ —

భారతరాజ్యాంగవిధానమునకు సంబంధించిన ముఖ్యవిషయములు ప్రస్తుత శాసనసభల జీవితమునందు పరిష్కరింపబడునని తలచుట పొరబాటని కొందరుసభ్యులు తలపవచ్చునుగాని, త్వరలో యేవో నిర్ణయములు గావించక తప్పదని బట్లరుగారు కామన్సు సభలో ఇండియా ప్రభుత్వ సవరణబిల్లు సందర్భమున చెప్పిరి. ఈబిల్లు ప్రభువులసభలో నంగీకరింపబడి యుండెను. ఇప్పుడు కామన్సుసభలో చర్చజరుగగా సభవారు నేడు రెండవ రీడింగును ఆమోదించిరి.

సవరణపై యుపన్యసించుచు బట్లరు ఈ క్రింది భావముల వెలిబుచ్చెను. ప్రస్తుత ఆర్థికదుస్థితియందు ఎన్నికలకు సంబంధించిన గందరగోళముపెట్టుట మంచిదికాదు. బిల్లులో నియోగింపబడిన అధికారములు చాల విశాలమైనవని కొందరు చెప్పుచున్నారు. కాని కాలనిర్ణయముచేయుట చాల అసంగతముగా నుండును. కొద్దికాలమునిర్ణయించినచో పార్లమెంటు నిర్ణయమునకు ముందే చేసిరని అభిప్రాయము కలుగును. ఇట్లుగాక దీర్ఘకాలము నిర్ణయించినచో పార్లమెంటు నిర్ణయములకై యెదురుచూచు భారతీయులు మనసమిష్టిదైనను నిర్ణయము చేసెదమాయని అనుమానించెదరు. అన్ని సంవత్సరములకు వర్తించు అధికారములు నొసగుట వివేకమార్గముకాదు. దైవవశమున విపరీత పరిస్థితులు కలిగినచో వానిని విమర్శింపవలెను. ఈ అధికారమును అనంతకాలము గవర్నరులు కలిగి యుండవలెనని ప్రభుత్వమువారు తలచుటలేదు. కేంద్రశాసనసభావిషయమున అట్టి అధికారములు రాజప్రతినిధికి గలవు. ఈ అధికారమును చెలాయించి రాజప్రతినిధి యిదివరకే శాసనసభ జీవితమును దీర్ఘీకరించెను. ఈ సవరణవలన ముఖ్యవిషయములను నిర్ణయించుటకు పార్లమెంటు సభకుగల స్వాతంత్ర్యమేమియు తగ్గుటలేదు. భారత దేశములో జరుగు ఎన్నికల మూలకముగా ఆందోళన కలుగకుండ చర్చజరుపుటకు యింకా ఈబిల్లు అవకాశ మొసంగును. ఈశాసన సభలు అమలులోనుండగా పరిపాలనయందలి మార్పులను, సంఘసంస్కరణను సాగించ నవకాశము కలుగని ఒక్క భారతదేశ పత్రికయైనను తలచుట నాకు సంతోషముకలిగించినది. జాతీయాభివృద్ధికరములగు విధానమునందు శాసనసభలు రాష్ట్రీయ ప్రభుత్వములకు సహాయము చేయుటకు అనిశ్చితత్వము లేకుండు పరిస్థితులు అవసరము.

ప్రభుత్వ ప్రతిఘటన పార్టీవారు బిల్లుపై రెండవ రీడింగును ఆటంకపరుపరని అట్లీగారు చెప్పిరి. ప్రస్తుతస్థితిగతులలో రాష్ట్రీయ శాసనసభల జీవితమును పొడిగించుట యవసరమని ఆయన చెప్పెను. బిల్లు తాత్కాలికమైనదిగానే యుండును. కాలనిర్ణయముచేసిన లేబరుపార్టీకి యిష్టమేకాని అట్లుచేయుట కష్టమని వారుగ్రహించుచున్నారు.

భారతదేశమందలి ప్రజల ప్రతినిధులు ఇంగ్లండులో నుండగానే భారత దేశములో ఎన్నికలు జరుగుట హాస్యాస్పదమని ఇసాక్ఫుట్ గారు (లిబరల్) చెప్పిరి.

బిల్లుయొక్క రెండవరీడింగు శాసనసభవారిచే నంగీకరింపబడెను

జూను ౨౦ వ తేదినాడు బిల్లుకమిటీ అవస్థదాటి ఏమార్పులేక కామన్సుసభవారిచే ఆమోదింపబడెను. ఇంక రాజుగారి అనుమతి కావలసియున్నది.

మహాత్ముని తపస్సిద్ధి

హరిజనులకు ప్రవేశమొసగిన దేవాలయములు:—

దుమ్రి (బీహారు)లో ఒక దేవాలయము.
సమ్మర్స (బీహారు)లో ఒక దేవాలయము.
సమస్పూరు (బీహారు)లో ఒక దేవాలయము.
బీహారు, మహానగరు బజారు వాస్తవ్యులగు రంపురలాల్ చౌదరిగారికి చెందిన దేవాలయము.
సర్పంచ (బీహారు)లో ఒక దేవాలయము.
హార్వ్యా బీహారులోని దేవాలయము.
శేర (బీహారు)లో ఒక దేవాలయము.
ఢిల్లీ (సం॥ రా॥)లోని దేవాలయము.
దార్ని (మిర్జాపూరు)లోని కపాల కుండల కాళి దేవాలయము.

మిర్జాపూరు (మిర్జాపూరు)లోని కాళి దేవాలయము
బడేల్యాలు (మిర్జాపూరు)లోని రాణి కాళీ దేవాలయము
గోపాలపూరు (మిర్జాపూరు)లోని శీతల దేవాలయము
ధన్వరిఖార్ (మిర్జాపూరు)లోని శీతల దేవాలయము.

హరిజనులుగూడ సన్నిహితులవలె పరిశుభ్రముగా నుండిన పక్షమున సికింద్రాబాదులోని పంచముఖ అంజనేయ దేవాలయము లోనికి వచ్చుటకు అవకాశమిత్తుమని ఆ దేవాలయపు మహంతు సర్వాధికారియగు బలదేవ దాసుగారు ప్రకటించిరి.

నవ్ గంజి (ఒరిస్సా)లోని సుప్రసిద్ధ శివాలయము

విద్యాసౌకర్యములు:—

సరియు [illegible] (బీహారు) మెహతాలవారి నివాస ప్రాంతములందు ఒక రాత్రి పాఠశాల స్థాపించిరి.

౪ హరిజన రాత్రి పాఠశాలలను నెలకొల్పుటకును, కొన్ని ప్రత్యేక విద్యార్థి వేతనముల నొసంగుటకును జబల్పూరు పురపాలక సంఘమువారు రు. ౫౦౦ మంజూరు చేసిరి.

కత్నాయి (మిర్జాపూరు) హరిజన సేవాసంఘమువారు ౮ మాధ్యమిక ప్రాథమిక పాఠశాలలకు నెలకు రు ౨౭ గ్రాంటును మంజూరు చేసిరి.

౪౫ మంది విద్యార్థులకు నెలకు రు. ౨౦ లు సహాయము చేసిరి.

లాహోరు జిల్లా హరిజన సేవాసంఘమువారు చహ్వా నిమనక్ వారిలో ఒక హరిజన రాత్రి పాఠశాల నెలకొల్పిరి. పంజాబు స్థానిక ప్రభుత్వమంత్రియగు డాక్టరు గోకులచంద నరాంగ్‌గారు యీ పాఠశాల ప్రారంభోత్సవము జరిపిరి. పాఠశాల ఖర్చులకుగాను రు ౫౦ల విరాళమును గోకులచందుగారు వాగ్దానము చేసిరి

మలబారు హరిజన సేవాసంఘమువారు విలయూరులో హరిజన విద్యార్థినిలయములను నెలకొల్పిరి.

౧౨ మంది హరిజన విద్యార్థులకు సౌకర్యములను గూర్చి హాస్టలును గుజరాయీవాడలో స్థాపించిరి. ఇందు విద్యార్థులకు మెట్రిక్యులేషన్ వరకు ఉచితముగా భోజనవిద్యా సహాయములను చేయుదురు

అహమదాబాదు హరిజనసేవా సంఘమువారు హరిజనులకు ఉచితముగా భోజన విద్యా సహాయములను చేయునట్లు ఆశ్రమమును స్థాపించిరి

అహమదాబాదులో మాతృభాష నభ్యసించుచున్న విద్యార్థులకు గుజరాతీ హరిజన సేవాసంఘము వారు రూ౪లు విద్యార్థి వేతన మొసంగిరి.

గుజరాతీ హరిజన సేవాసంఘమువారు ఒక రాత్రి పాఠశాలకు నెలకు రు ౧౨ గ్రాంటు మంజూరు చేసిరి.

మే ౨౭వ తేది ఆర్యసమాజ అనర్కాలీలో లాహోరు హరిజన సేవాసంఘమువారు ఒక హరిజన పాఠశాల నెలకొల్పిరి.

సీల్కోటులోని ఆర్యసమాజమువారు హరిజనులకు ఒక రాత్రిపాఠశాల స్థాపించిరి.

హరిజనుల ఉపయోగార్థమొసగిన బావులు:—

సమ్మర్స (బీహారు)లో ఒక బావి.
సమస్పూరు (బీహారు)లో ఒక బావి.
మహానగరు (బీహారు) వాస్తవ్యులగు రాంపురలాల్ చౌదరిగారికి చెందిన రెండుబావులు.
రఘునాథపూరులోని బావులన్నియు, బన్నిపట్టా (బీహారు)లోని కొన్ని బావులు.
చంద్రకాపతి (బీహారు)లో ౫ బావులు.
పటేహాబాదు (బీహారు) వాస్తవ్యులగు బాబు రాములక్ష్మణ సింగువారి రెండు బావులు.
పుష్పిబాదు (బీహారు)లోని మాధ్యమిక పాఠశాల ఆవరణలోని బావి.
హార్వ్యా (బీహారు)లో ఒక బావి. ఈ బావిని ఇదివరలో హరిజనుల ఉపయోగార్థమొసంగి యిటుపిమ్మట మానివేసిరి. మరల యిప్పుడు హరిజనుల ఉపయోగార్థమొసగిరి.
పటియపూరు (బీహారు) వాస్తవ్యులగు బాబురామచరణ సింగుగారికి చెందిన బావి.
హాశియా (శేర)లోని బహిరంగ బావి. ఇన్నాళ్లనుండి దీనిని హరిజనుల ఉపయోగార్థ మొసంగరేదు.
ఇంటూరు (ఆంధ్రదేశము)లో రెండు చెరువులు. ఇన్నాళ్లనుంచి దీనిని సవర్ణులు మాత్రమే ఉపయోగించుకొను చుండిరి.

వివిధ సౌకర్యములు:—

మున్నర్గుడి హరిజన సేవాసంఘాధ్యక్షులగు డాక్టరు యస్. వి. శ్రీనుగారు హరిజననిధికి రు ౫౦౦ విరాళ మొసంగిరి

తెంగుమాను (ప్రభుత్వ సబ్బు ఫ్యాక్టరీకి చెందిన యస్. జి. శాస్త్రిగారు తమ గిరి హరిజన పాఠశాల ఉపయోగార్థము గల కొన్ని సబ్బులను ఉచితముగా నొసంగిరి. అవసరము వరకు యిట్లే మామూలుగా ధర్మము చేసెదనని శాస్త్రిగారు వాగ్దానము చేసిరి. (హరిజన్)

కాంగ్రెసువారి నిర్బంధములు

జీవణ్‌లాలుగారు సత్యాగ్రహి. వీరికి శాసనోల్లంఘన ఉద్యమ సందర్భమున శిక్ష విధించిరి. శిక్ష పూర్తి కాకుండనే వీరిని జూను ౧౬ వ తేదీ విడుదలచేసి మేజస్ట్రేటు ఎదుట హాజరుపెట్టిరి. మేజస్ట్రేటు జీవణ్‌లాలుగారికి నిషేధపు ఉత్తరువు జారీచేసిరి. ౪౮ గంటలలో అహమదాబాదు జిల్లా విడిచి వెళ్లవలెననియు, ఉత్తరువు పొందనిదె రాగూడదనియు ఆ ఉత్తరువులో గలదు

గిర్ధారి కృపాళినిగారు కాంగ్రెసు తాత్కాలిక కార్యదర్శులలో నొకరు. వీరలు గాంధీ ఆశ్రమ సభ్యులలో ముఖ్యులు. వీరిని రాజగోపాలాచారిగారి వసతి దగ్గర బొంబాయి ఎమర్జెన్సి పవర్సుయాక్టు ననుసరించి పూనా సి. ఐ. డి. పోలీసువారు అరస్టుచేసిరి. గిర్ధారిగారిని మేజస్ట్రేటుగారి ఎదుట హాజరుపెట్టి ఎమర్జెన్సి యాక్టు ననుసరించి నిర్బంధించెదరని తెలియుచున్నది.

బొంబాయి బారిస్టరు, సుప్రసిద్ధ కాంగ్రెసువాది అను పురుషోత్తమ త్రికుండాసుగారిని పూనాలో రాత్రి అరెస్టుచేసిరి. వీరిని ౧౯ వ తేదీ బొంబాయి తీసుకొనివచ్చి, పోలీసు కమీషనరు ఎదుట హాజరుపెట్టిరి. కమీషనరు వీరితో కొంతసేపు సంభాషించిన తర్వాత విడుదలచేసిరి.

జూను ౧౫ జరిగిన బహిరంగసభలో అండమాను నిర్బంధితుల విమోచన దినము సందర్భమున ప్రభుత్వవైఖరిని విమర్శించుచు ఉపన్యసించిన నేరమునకు కాంగ్రెసు ప్రముఖులగు విజయకృష్ణ దయాల్, పి. బి. గుప్త, ధాకూరు ప్రసాదుగార్లను అరెస్టుచేసిరి. దయాళ్‌గారిని రు ౫౦౦౦ జామీనుమీద విడుదలచేసిరి. మిగిలినవారిని నిర్బంధమున నుంచిరి.

స్థానిక పోలీసువారు జూను ౧౫ సాయంకాలము డాక్టరు పి. బి. కానేకరరావుగారి ఇంటిని సోదాచేసిరి. సోదా రెండుగంటలు జరిగెను. సోదాలో ఒక కాగితము పోలీసు వారు వశపరచుకొనిరి.

భారత పరిశ్రమల సమావేశము

చర్చనీయాంశములు

జూను ౧౬ వ తేదినాడు

ఇండియా ప్రభుత్వము పారిశ్రామిక శాఖవారిట్లు ప్రకటించుచున్నారు—జూలై ౧౬ వ తేదినుండి సిమ్లాలో జరుగు పరిశ్రమలసమావేశము కేవలము అధికారులకు సంబంధించినది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వములు కోరినరీతిని సమకూర్చబడుచున్నది.

చర్చనీయాంశము లివి—౧. పరిశ్రమలకు ప్రభుత్వ సహాయము,

౨. గృహపరిశ్రమలకు ముఖ్యముగా చేనేతలకు తోడ్పాటు,

౩. పరిశ్రమల ప్రదర్శనములకు సహాయము,

౪. పరిశ్రమలకు సంబంధించిన లెక్కల తయారుచేయుట,

౫ పారిశ్రామిక ప్రకటనల ప్రచురణము,

౬ అఖిలభారత పారిశ్రామిక పత్రికను నెలకొల్పుట

౭ విదేశములందు పారిశ్రామిక విద్యాభ్యాసమునకు ఉపకారవేతనములు,

౮ మధ్యమ తరగతులవారి నిరుద్యోగము.

౯ పారిశ్రామిక పరిశోధన శాఖ నేర్పరచుట,

౧౦ గ్రామాభివృద్ధికి శాఖగా విద్యుచ్ఛక్తిని సప్లయి చేయుట,

౧౧. ప్రజల పరిశ్రమలు-ప్రభుత్వ దఫతరులోని [illegible] (జైళ్లనుండి)

౧౨ పారిశ్రామిక శాఖల వార్షిక నివేదికల నొకరీతిగా తయారు చేయుట

౧౩. స్టోర్సు కమీషనరుల సర్వీసుల నుపయోగించుకొనుట

వింతలు, విశేషములు

చెప్పినమాట విన్నదొంగలు

వియన్నా నగరము వెలుపల హౌసు అనుచోట ఒకయింటి ఆమె యిల్లు వదలవలసి వచ్చెను. అయితే దొంగలు ప్రవేశించుదురేమోయను భయము. కనుక ఆమె కూర్చుండుగదిలో నున్న బల్లపై ఆమె ఒకపౌండు నోటును, ఒకసిగరెట్టు ప్యాకెను పెట్టి దొంగలారా దీనిని తీసికొని సామానును పాడుచేయక వెళ్లిపోవలసినదని ఒక జాబునుకూడ వ్రాసి వానితో నుంచెను. ఆమె పోయిన తర్వాత దొంగలువచ్చి నోటును సిగరెట్లను తీసికొని తక్కినదాని నేదియు తాకకుండ వెళ్లిపోయిరి.

పాలిచ్చే మేకపిల్ల

లాహోరులో ఢిల్లీ గేటుబయట వేసియున్న డేరాలో ౨౦ రోజుల వయస్సుగల్గి పాలిచ్చే మేకపిల్ల యొకటి ప్రదర్శింపబడుచున్నది. నగరవాసులు పెంపుడు రెలా ౨ కొలనా టిక్కెట్టుతో దానిని చూచుచుండుటచే దానియజమానికి మంచి ఆదాయము వచ్చుచున్నది.

ప్రపంచము వదలుమని భగవదాజ్ఞ!

బొంబాయిలో శాఖాహారముగా ప్రసిద్ధ భారతీయులుండు సర్దార్ గృహ భోజనశాలలో యస్. జి. శాస్ అను హిందూ లాయరుయొక్క గది మూయబడియుండ పోలీసులు కన్పించబడిరి. అంతటవారు వెదకగా స్నానముగదిలో క్లీవరు శవముండెను. ప్రక్కన నల్లనుండు కీసాయుండెను. ఆయన బల్లపై కనబడిన జాబులలో భగవంతుడు ఆయనను స్వప్నములలో కనబడి ప్రపంచమును వదలిపోవలసినదని ఆజ్ఞ యిచ్చినట్లు తెలుపబడి యుండెను.

కోయ్యముక్కతో బిచ్చివనులు

రష్యాలో ఆరు సంవత్సరముల క్రిందట ఒక ప్రవాహము నందున్న చెట్టులో ఒక కోయ్యముక్క కొట్టుకొని వచ్చెను. అంగులో ఏదో విశేషమున్నదని అన్నులు చే దానికొక మంటము కట్టబడెను. దానిని తాకిన రోగులందరు సరోగులైరనియు, సంతానము లేనివారలు సంతానవతులైరనియు చెప్పబడుచున్నది. అమక్క యిప్పుడు మహాశక్తితో పూజింపబడుచున్నది. అక్కడ మంటపమునకు వచ్చిన ఒక వ్యాధిగ్రస్తుడు బాలునికి దాని గాలిసోకగానే ఆయన అన్నముతినెను. ఒక పురుషుడు తన భార్య పిచ్చిపోవు గాతయని దానికి

(మొక్కినవెంటనే యింటికిపోగా భార్య అతనికి స్వాగతమిచ్చెనట.

పార్శీయువతి హిందువును పెండ్లాడుట

కరాచి బ్రహ్మ సమాజమునకు చేరిన తారాబాయి కోటంరాజుగారి కొమారుడగు యస్. వి. కోటంరాజుకు నసర్వాన్జి మిస్త్రీగారి కూతురగు మిస్ మిస్త్రీతో భారతవివాహ శాసనము (ఇండియన్ మ్యారేజి ఆక్టు) ననుసరించి పూనాలో వివాహము జరిగెను. పూర్వాచార పరాయణులగు పార్శీవారు యీ వివాహమునకు ప్రతికూలురై యుండుటవలన చిక్కువచ్చునేమోయని పోలీసువారు సహాయమునకై పిలిపింపబడిరి.

౭౫ యేండ్ల వధువు కావలెనట!

జార్జి అభూలను ౧౦౫ యేండ్ల గుడుపుడు యింకను చురుకుగా నున్నాడు. ఇప్పుడు ౧౦ వ సారి మరల పెండ్లిచేసికొనదలచి యున్నాడు. అందుకై అమెరికా పత్రికలలో అతను ౭౫ యేండ్ల వయస్సుగల వధువు కావలెనని ప్రకటింపించినాడట.

జైలులో చదివి మొదటితరగతిలో ప్యాసగుట

చిట్టగాంగు ఆయుధముల దోపిడి సందర్భమున ఆరెస్టుచేయబడి జోర్వ్యాలుయిల్లుకు పంపబడిన అనిల బంధుదాసు అనువతడు మెట్రిక్యులేషను పరీక్షయందు మొదటి తరగతిలో ప్యాసయ్యెను. బంకూరా కాలేజీలో అతడింక చదివింపబడును.

హాజ్ యాత్రికులను కొట్టినమాట

హాజ్ యాత్రికులను పోలీసులు బొంబాయిలో లాఠీలతో కొట్టిరని మౌలానా ఇస్మాయిల్ ఘజ్నవిగారు వ్రాసియుండిరి. నిజముగా కొట్టలేదు గనుక వివిత్తప్పని నివు ఒప్పుకొనని యెడల ఆరెస్టుచేయుటకు ప్రయత్నము చేయబడునని బొంబాయి పోలీసు కమిషనరగు సర్ ప్యాట్రిక్ కెల్లీగారు మౌలానాగారికి తెల్పినారు.

మొండే దిగంబరుల ఆరెస్టు

దుకోబోర్సు అనబడు మహా విశాలముగల ఒక రష్యా తెగవారు ఉపదేశింపు నేర్పాటు చేయదలంచుటచే ఆ తెగవారు ౫౦ మంది దిగంబరులు అరెస్టుచేయబడిరి. దిగంబరులు పోలీసువారికి లొంగకుండుటచే వారికి చెందిన బాలురు బాలికలు మోటారుబండ్లలో పాఠశాలకు గొనిపోబడుచున్నారు. గత ఆగస్టు నెలనుండి దిగంబరులు పోలీసులచేయిదియే మొదటి కూటమని చెప్పుచున్నారు.

మ. ఘ. వ. నిజాం రైల్వే

రాకపోకల కాలములు

పెద్దరైలు

రాకలు

	సికింద్రాబాదు	హైదరాబాదు
బెజవాడ-వాడి ప్యాసెంజరు	౧౮-౩౦	౧౯-౧౫
కాజీపేట-హైదరాబాదు మిక్సుడు	౫-౨౫	౬-౩౪
కాజీపేట-హైదరాబాదు ప్యాసెంజరు	౧౦-౧	౧౦-౩౫
వాడి-బెజవాడ ప్యాసెంజరు	౯-౧౫	౯-౪౯
వాడి కాజీపేట ప్యాసెంజరు	౧౬-౫౦	౧౬-౫౫
పూర్ణ ఉత్తర ప్యాసెంజరు	౨౩-౧౬	౨౧-౨౪

పోకలు

	సికింద్రాబాదు	హైదరాబాదు
సికింద్రాబాదు-వాడి ప్యాసెంజరు	౯-౨౨	౯-౫౬
సికింద్రాబాదు-పూర్ణ ప్యాసెంజరు	౨౧-౩౫	౨౨-౧౦
వాడి-బెజవాడ ప్యాసెంజరు	౧౬-౨౦	౯-౫౭
వాడికాజీపేట ప్యాసెంజరు	౧౯-౩౫	౧౭-౩౦
బెజవాడ-వాడి ప్యాసెంజరు	౧౬-౨౫	౧౬-౫౦
పూర్ణ-ఉత్తర & కాజీపేటమిక్సుడు	౨౨-౫౦	౨౧-౫౫

(చిన్నరైలు)

రాకలు

	సికింద్రాబాదు	హైదరాబాదు
ద్రోణచలం-హైదరాబాదు ప్యాసెంజరు	౨౧-౦	౨౧-౧౨
మన్మాడు హైదరాబాదు ,,	౨౧-౪౦	౨౨-౧౩
మన్మాడు హైదరాబాదు ,,	౯-౪౯	౯-౨౫
మహబూబునగర్ ,,	౧౧-౫౨	౧౧-౩౦

పోకలు

ద్రోణచలం-హైదరాబాదు ప్యాసెంజరు

	సికింద్రాబాదు	హైదరాబాదు
మరి [illegible] మిక్సుడు	౨౦-౦	౨౦-౩౯
హైదరాబాదు మన్మాడు ప్యాసెంజరు	౯-౫	౭-౨౫
సికింద్రాబాదు ద్రోణచలం ప్యాసెంజరు	౬-౦	౬-౧౯
మహబూబునగర్ ప్యాసెంజరు	౧౭-౩౨	౧౭-౫౨

క. హైదరాబాదు వచ్చి మరల సికింద్రాబాదు పోయి అచటి [illegible] ౧౬-౨౫ గంటలకు వాడికి ప్యాసెంజరుగా పోవును.


ఖ. [illegible] పేటవద్ద గ్రాండుట్రంకు యక్స్ప్రెసులతో కలుసు [illegible] బెజవాడలకు పోవునట్టి ప్యాసెంజరు [illegible]

గ. [illegible] పేటవద్ద ఢిల్లీనుండి వచ్చునట్టియు అచటికి పోవు [illegible] బెజవాడ [illegible] ప్యాసెంజరు మిక్సుడు [illegible]

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ జ్యేష్ఠ శు॥ ౧
శనివారము

మన ప్రభువుగారి ఆదర్శము





బ్రిటిషు హిందూస్థాన సామంత ప్రభువులందర్లో మ. ఘ. వ. మన నిజాం ప్రభువరేణ్యులు ఆదర్శప్రాయులనటలో మన రాష్ట్రమువ్యక్తి యెవ్వడైనను సరియే సందేహింప సాహసించునా? లేదు? ముమ్మాటికిలేదు!! వారెత్తి చేయెత్తి మేము అందరు వినునట్లుగా నిర్భయముగా ప్రకటింతుము. వారి వంటి మితజీవనులు నరేంద్రమండలిలో నొకరునులేరు. ప్రాచీనమందలి ఖలీఫాలరీతిగా చాల "సాదా" జీవనమును గడపువారు. ఇతరరాజులు తమ దుస్తులకేమి, తమ శరీరాలంకారార్థమై నవరత్నఖచిత బంగారునగలకేమి, చిత్రవిచిత్రపు మోటారులకేమి, అనవసరమగు వ్యయముల చేయుచుందురు. వారి సొంతి ద్రవ్యమైన, వారుకష్టించి సంపాదించిన ద్రవ్యమైనకదా వారికి మితవ్యయలాభము తెలియగలదు. మన ప్రభువుగారన్ననో ప్రజానురంజకులుగాన ప్రజలనేలునే సదా గోరువారుకాన తాము ప్రజలద్రవ్యము నొక్కపైసానైనను అనవసరముగా వ్యయము చేయకూడదను నభిప్రాయము కలవారు. మన రాష్ట్రములోనే కొందరు జాగీరుదారులు నవాబులు అతివ్యయము చేయుటయేకాక బెంగుళూరు, నీలగిరి, మహాబలేశ్వరము మున్నగు ప్రదేశములకుపోయి ద్రవ్యము ఖర్చుపెట్టుచున్నారు. మన ప్రభువుగారట్టిది సహింపకయే కొన్ని యేండ్లక్రిందట ఫర్మానుకూడ యిచ్చియుండిరి.

మన ప్రియమైన ప్రభువుగారు చాలదూరదృష్టిగలవారు, ఉన్నతాభిప్రాయములు (advanced views) కలవారు. కొంతకాలము క్రిందట లాహోరులో ముసల్మానులకు పరాజయము కలుగనున్నదని బోధించిరి. అత్యంతమైన స్వదేశాభిమానము కలవారు. గోలకొండ నబ్బులు తమ యింటనే తుదలకే నిదర్శనము. మొన్ననేవారు మినారు సిగరేటు కంపెని ప్రవేశోత్సవముజరిపిరి.

ప్రకృతము ముఖ్యముగా చెప్పబోయిన దేమన మేము కొంతకాలము క్రిందట ముల్కీ అనగా నేటివేదనకాయునంటె పట్టుదనియు, పేరుకు మాత్రము సర్కారు యుద్యోగములకు ముల్కీలుకావలసినదని చెప్పుట, అమలులో చూడగా పెద్దయుద్యోగములే కాక చిన్నచిన్నయుద్యోగములుకూడ నించుమించు అన్నియు "గైర్ ముల్కీలకు" మద్రాసునుండి బొంబాయి, పంజాబు, అలీగఢ ప్రాంతములనుండి వచ్చిన దొంగముల్కీలకు నౌకరులు దొరకుట. దీనివిషయమై చర్చించియుంటిమికదా? అట్టి చర్చను మేము మాటిమాటికి తేవదియుట గైర్ముల్కీ అధికారులకు నచ్చనే నచ్చదనుట స్వాభావికవిషయము. వారికి నచ్చకుండిన మేమేమి చేయగలము. వారివని వారిదే, మాపాట మాదే. ఇటీవల న్యాయస్థానములను తనిఖీజేయు నుద్యోగమునుకల్పించి దానికొక అధికారిని (సుమారు నెలకు ౨౫౦౦ రూపాయలుతీను అధికారిని) నియమించనుండిరట. ఆయుద్యోగముకూడ నాచారరీత్యా మరల గైర్ముల్కీ నొకని నియమింప మన ప్రియమైన ప్రభువుగారికి సిఫారసు చేసిరట. కాని మన ప్రభువుగారామాటవినక మాకు ముల్కీ మనుష్యుడే కావలయును సుమా అని యాజ్ఞాపించిరని పత్రికలలో వినుచున్నాము. ఈవార్తయే నిజమైన నిక మనము లీడ్రులు నిరాశపడవలసిన యవసరములేదు. జరిగినదేమో జరిగినది. ఇకముందు మన ఉస్మానియా గ్రాజుయేట్లు సనదుకట్టలు, సిఫారసు రుఖాలు జేబులలో నవరించుకొని కచ్చేరి కచ్చేరీ మెట్లను తెక్కింప పనియుండదు. మన రాష్ట్రములోని హిందువులకే హెచ్చుగా నౌకరీలియ్యవలయునని మేముకోరము. మన రాష్ట్రములోని నౌకరీలన్నియు మా ముసల్మాను సోదరులకే యిచ్చిన మేము త్రికరణశుద్ధిగా సంతోషింతుము. ఈ మాటమేము ఏ అధికారులైన మా వ్యాసమును జూచి సంతోషింపవలెననికాని, ఖుష్యావారును, మా పోలీసు కొత్వాలా దారులును జూచి మాపైదు ప్రసన్నులుకండ నందురని నభిప్రాయముతో కాని, యేవిధమైన "ఖుషామద్" కొఱకు మేము వ్రాయము. ఖుషామదు చేయుట మాపత్రికజన్మనక్షత్రమునందు లేదని జ్యోతిష్కులందరును చెప్పుచున్నారు. కావున మాముల్కీ సోదరులెవ్వరైనను సరియే ప్రధానమంత్రి మొదలుకొని చప్రాసీవరకు అందరునూవారే—అనగా—మాముల్కీలే యుండవలెను. అప్పుడే హైద్రాబాదు రాష్ట్రములో శాంతి, హిందూ ముసల్మానుల యైకమత్యత, ఆర్థికాభివృద్ధి, నైతికాభివృద్ధి — వేయేల — సర్వతోముఖాభివృద్ధి కలిగితీరునని మా విశ్వాసాభిప్రాయము.

మన ప్రియమైన ప్రభువుగారి యాదర్శమును నితరోద్యోగులుకూడ స్వీకరించి తమ నిజమైన ప్రభుభక్తిపరాయణతను ప్రకటించికొందురనియు విశ్వసించుచున్నాము.

— —

సవరణ

గోలకొండ పత్రిక సంచిక (౧౩) లో 'ఒక పోలీసువలెట పిర్యాదు' అను శీర్షికతో ప్రకటింపబడిన దానిలో 'సుమారు ౩౦-౩౫ గ్రామోద్యోగులు వసూలుచేసి' అని పొరపాటున ప్రకటింపబడినది ౩౦-౩౫ వేలు (రూపాయిలు) గ్రామోద్యోగులు వసూలుచేసి అని ప్రకటింపవలసియుండెను. అని నారాయణరెడ్డిగారు వ్రాయుచున్నారు.

పంజాబు విద్యాసంస్కరణము

అండర్సన్ కమిటీ నివేదిక

పంజాబులో ఉన్నతవిద్యను గూర్చి గొప్ప మార్పులు సూచించుచు సర్ జార్జి అండర్సన్ అధ్యక్షతక్రింద విచారణ సలిపిన కమిటీవారి నివేదిక జూను ౧౫ వ తేది వెలువడినది. ప్రకృతము పంజాబు విశ్వవిద్యాలయ మొసగు విద్య రాష్ట్రమున కేమాత్ర ముపకరించుచున్నదియు, విశ్వవిద్యాలయమువారు స్వయముగా విద్యర్థులకు బోధన చేయుపాటి చాలియున్నదియు కాలేజీలమీద విశ్వవిద్యాలయమువారి అధికార మేమాత్రము ప్రచారములో నున్నదియు విచారించి శిఫారసుల గావించుటకై కమిటీ నియోజింపబడెను.

హైయ్యర్ సెకండరీ విద్యకొక బోర్డు నేర్పరిచి, ప్రవేశ పరీక్షల నిర్వహణము వారికి వదలవలెనని కమిటీవారు శిఫారసు చేయుచున్నారు. యూనివర్సిటీయేలుబడిలోనున్న కాలేజీలన్నింటితరఫున నొకబోర్డు నేర్పరిచి, కాలేజీలకుసంబంధించినవిషయములగూర్చి అకెడమిక్ కౌన్సిలుకు సలహానొసగుటకధికార మీయవలసినదనియు కమిటీవారు శిఫారసు గావించుచున్నారు. అమృతసరంలో ఖాల్సాకాలేజీ యొప్పటికైనను విశ్వవిద్యాలయము గాదగినదని అంగీకరించుచు, మధ్యేకం యూనివర్సిటీగా నుండుటకన్న ఉత్తమమైన కాలేజిగా నుండుట మంచిది గావున తొందరపడి చర్యగైకొనిరాదని హెచ్చరించుచున్నారు. స్కూల్లలో చదువుకాలము ఒక సంవత్సరము యెక్కువ చేయవలసినదనియు ఆంగ్లో వర్నాకులర్ స్కూళ్లలో కాలపరిమితి నొకసంవత్సరము తగ్గించవలసినదనియు వారు శిఫారసు చేయుచున్నారు. దేశభాషల చదువును వృద్ధిపరుపవలసినదని హెచ్చరించుచు ఆంగ్లభాష నుపేక్షింపరాదని కోరుచున్నారు. ఇంటర్మీడియేటు తరగతులను కాలేజీలనుండి తొలగించి హైస్కూళ్ల పదవతరగతితో కలిపి ప్రత్యేకం హైయ్యర్ సెకండరీ స్కూళ్లుగా నేర్పరుపవలెనని శిఫారసు చేయుచున్నారు. వృత్తి పారిశ్రామిక పాఠశాలలను లెస్సగా వృద్ధిపొందింపవలెననియు శిఫారసు చేయుచున్నారు.

వైసు ఛాన్సెలరు జీతఛప్పుచ్చుకొని తనకాలము పూర్తిగా నాయుద్యోగమునకే వినియోగించువాడుగా నియమింపబడవలెనని కోరుచున్నారు. అర్థసంఘము నొకదాని నియమింపవలసినదనియు, సన్సువారి ఇంవాయను కొన్ని పెంట్ల పాటు శాసనరీత్యా నిబంధింపవలసినదనియు శిఫారసు చేయుచున్నారు.

స్త్రీవిద్య చాల ప్రధానమైనదనియు, విద్యావ్యాప్తి విషయమున దానినే ముందు విచారింపవలెననియు కమిటీవారు చెప్పుచు స్త్రీలకుగా ట్రెయినింగు కాలేజీ నొకదాని నేర్పాటు చేయవలసినదనియు, సెంట్రలు ట్రెయినింగు కాలేజీ సహకారముతో కొన్నిప్రత్యేకశాఖలుబోధింపబడవలెననియుశిఫారసు చేయుచున్నారు. కొన్నికొన్ని పట్టణములలో స్త్రీలకు హైస్కూలు సెకండరీ స్కూళ్లను పెట్టించవలెననియు. కొని యెందరు విద్యార్థినులు తప్పక నుండునో కొన తరగతులు పెట్టింపు ఎక్కువనే నుంపవలెననియు హెచ్చరించుచున్నారు. ఉపాధ్యాయుల శిక్షణ విషయమై వైసు ఛాన్సెలరు అధ్యక్షతక్రింద ఒక సంఘ కలిపిన అకెడమిక్ కౌన్సిలు సభ్యుల స్థాయిసంఘము నొకదాని నేర్పరుపవలెననియు హెచ్చరించుచున్నారు. యూనివర్సిటీ పరిపాలకవర్గములలో రాష్ట్రములో వివిధవర్గములకు తగిన ప్రవేశమును కమిటీవారు కల్పించుచున్నారు. యూనివర్సిటీ బోధనము సమగ్రమగుటకుగా టీచింగుసంఘము నేకముఖ మొనర్చుటకును వివిధగా రెట్లు సూచించినారు. చివరకు కమిటీవారు ఆమెంబరికొక సంయుక్త రాష్ట్రముల అరయను ..ఆనేక మేకంక్యతమ్" పంజాబు యూనివర్సిటీకిని స్థిరాశయముగా నుండవలెనని విజ్ఞాపించుచున్నారు

కమిటీ మెంబర్లు సర్ జార్జి అండర్సన్ (అధ్యక్షుడు) ఎ. సి ఉల్నరు, ఎ యూసఫ్ఖాన్, పి. శేషాద్రి, భూతసింగు ఎ. ఎఫ్ రహమాన్ గార్లు కార్యదర్శి జె ఎఫ్. బ్రూసుగారు.

ఎ. ఎఫ్ రహమాన్ గారు ప్రత్యేక జాబితాలో ముసల్మానులకు విశ్వవిద్యాలయము సెనేటు సిండికేటులందు ప్రత్యేక ప్రాతినిధ్యము వలయునవియు, రిజిస్ట్రారు పట్టభద్రులు సెనేటు కెన్నుకొను సభ్యులలో సగము మంది ముసల్మానుల పట్టభద్రులచే యెన్నుకొనబడిన ముసల్మానులుగా నుండవలెననియు, ఛాన్సెలరు నామినేషనులు చేయునప్పుడుకూడ సెనేటు సిండికేటులందు హాజ్యర్సులు పోను మిగత సంఖ్యలో సగము మంది ముసల్మానులుగా నుండునట్లు చూడవలెననియు కోరుచున్నారు.

———

"బేరారులో మాప్రభుత్వ స్థిరీకరణ మసాధితము"

సెలవుగైకొను రెసిడెంటుకు మ. ఘ. వ. ప్రభువుగారి ఉపచార వచనములు

గౌ॥ రెసిడెంటగు బ్రిగేడియర్ జనరల్ సర్ డెంకన్ స్కీన్ దొరగారు ఉద్యోగము వదలి పోవుచుండుటచే వారి ఉపచారార్థము జూను ౧౮ వ తేదినాడు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్ యామినుస్ సుల్తానత్ గారు ఆతిథ్యమునిచ్చిరి. ఆసందర్భమున మహాఘనత వహించిన నిజాం ప్రభువుగారి క్రిందివిధముగ ఉపన్యసించిరి: —

"ఈసత్కారమహోత్సవము నాప్రియ మిత్రులగు సర్ డెంకన్ స్కీన్ దొరగారు సెలవుగైకొని పోవుచున్నందువలన జరుపబడినదని మీకందరికి తెలియును.

సర్ డెంకన్ గారు హైదరాబాదుకు వచ్చిన మొదటి రోజు మొదలుకొని కడపటివరకు ఈ సంస్థానమునకు తదధిపతికి, తత్కుటుంబమునకును సంబంధించిన ప్రతివిషయమందును అవ్యాజమైన ఆదరమును అధికముగా చూపినారు. అందువలన నాకును వారికిని గల సంబంధము అనురాగ బద్ధముగు టమాత్రమేగాక మాకు పరస్పర విశ్వాస గౌరవపూరితమైనది.

మాహయాములో వారిస్థానమున వారికిముందు పనిచేసిన వారువచ్చినపుడు భారతదేశములో రాజకీయవికారములు ఇప్పటికంటె ఎంతో మందముగను, ముఖ్యముకానివిగను నుండెను. జనరల్ కీన్ దొరగారిట్లుగాక ప్రాచ్య ప్రాంతములలో పరీక్షింపబడిన వాటిలో అన్నిటిలో ముఖ్యతమమైనట్టి — అని చెప్పవచ్చును — రాజ్యాంగానుభవము ప్రారంభింపబడినప్పుడు ఇండియాలో ప్రధానతమమైన రెసిడెన్సీకి వచ్చిరి. వీరు యుద్ధములో శాంతిసమయములోనుకూడ చిరకాలము చురుకుగా పనిచేసి వివిధ వర్గులయొక్కయు వివిధవిషయములయొక్కయు అనుభవము నుండే సంపాదించి యుండిరి. గొప్పగొప్ప కృత్యములు జరిగిన వీరికాలములో ఆఅనుభవము వారికిచాలా ఉపయోగించినది.

విప్రతిష్ఠ భయము లేని మొదటిఇండియాలో రాజకీయాభివృద్ధి ఘోరములు మార్గమునకే సాధ్యము. అట్టి ఘోరలు రాజ్యాంగమును నిర్మించుపనిలో బ్రిటిషు ప్రభుత్వమునకు విధేయమైన మిత్రముగనే తోడ్పడగల్గుట మాసంస్థానమునకు గర్వింపదగిన విషయము. ఈనిర్మాణకార్యములో తనభాగమును నిర్వహించువిషయమున హైదరాబాదునకును దానియొక్క కొండు కేబినెట్ డెలిగేషనుకును జనరల్ కీన్ దొరగారు అమూల్యమైన సలహానిచ్చినారు.

భగవంతుని కృపవల్ల బీరారులో మా ప్రభుత్వము ప్రాక్యమువలె సాగుటయును స్థిరముగుటయును సాధింపబడినది. తత్ఫలితమును సమకూర్చ గల్గిన రాయబారములు చాలా సున్నితమైనవి. అందు సర్ డెంకన్ గారు ఇండియా ప్రభుత్వముయొక్క ఏజంటుయొక్కటువంటి ఎదుటిపక్షమున నుండిరి. వారు నిరాలభావమైన ఒకకోర్లో ఎదుటిపక్షమువారి వాదవాదము గ్రహించుటయు వారితో రాయబారము నల్పుట మాప్రతినిధులకు సంతోషమయ్యెనని మేము నమ్మకముగ చెప్పగలము. ఇప్పుడు ముగిసిన రెసిడెన్సీ బజారుల అప్పగింత విషయములోకూడ వారదే అనుకూల్యభావముతో ఇండియా ప్రభుత్వమువారిని మాప్రభుత్వమువారు కోరికయే హెచ్చరించియున్నారు. ఇంతకు పైనను వారిసేవను జ్ఞప్తిచేయు విషయములు హైదరాబాదులో అనేకములు గలవు.

ఇంకమా కుటుంబమునకు ఎక్కువగా సంబంధించిన విషయమును చెప్పవలసియున్నది. అదిచెప్పక ముగింపజాలము. అదేవనగా కుటుంబ వివాహ సంబంధము. మాపుత్రులు, సైన్, నుండి సంపాదించిన రిమంబులజూచి మాకొనందమైనది. అవిసముగా ఇస్లాం ప్రపంచ మందురెండు గొప్పగొప్ప కుటుంబములకు సంబంధమేర్పడినందుకును మాకానందముగ చున్నది. జనరల్ కీన్ గారు ఈయిద్దరు దంపతులకును స్థిరమిత్రులైనారు.

మీరందరు లేచి సర్ డెంకన్ స్కీన్ గారి గౌరవార్థము త్రాగవలసినదని మేము అడుగుచున్నాము. వారికిముందే ఇంగ్లండుపోయిన కీన్ దొరసానిగారిని చేర్కొనకుండ యుండలేము. కావుననే మీరు వారికి ఆరోగ్యముకొరకు త్రాగునప్పుడు సర్ డెంకన్ గారితోకూడ కీన్ దొరసానిగారిపేరునుకూడ చేర్చవలసినదని నాకోరిక. శ్రీకీన్ దొరసానిగారిని మనదేశములో [illegible] దొరసానిగారు హైదరాబాదులో స్త్రీలయొక్కయు బిడ్డలయొక్కయు స్థితిబాగు చేయుటకు చేసిన ప్రయత్నములను హైదరాబాదు ప్రజలు కృతజ్ఞతతో జ్ఞాపకముంచుకొన గలరు."

హిజ్ యక్సలెన్సీ మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్ గారి ఉపన్యాసము

అయ్యలారా!

మనమీ సాయంకాలము ఇక్కడ ఎందుకు కూడియున్నామో ఆసందర్భము దుఃఖమును, సంతోషమునుకూడ కలుగజేయుచున్నది. మనప్రియ మిత్రులగు సర్ డెంకన్ స్కీన్ దొరగారికి ప్రయాణ సత్కారముచేయుటకై మనమిచట చేరియున్నాము గనుక యిది దుఃఖ (వియోగజన్యమైనది) సందర్భము. సంతోషమెట్లనగా వారు జరిగిన మూడేండ్లను హైదరాబాదులో ప్రశంసనీయమైన సేవను జయప్రదముగ నిర్వహించి తమమిత్రుల ప్రశంసను చూఱగొనినారు. శోభాయమానముగ పనిచేసి కీర్తితో వారువెళ్లి పోవుచున్నారు. వారిమందహాస సుందర ముఖమును చూచిన వారిమనస్సులోని ఆనందము తెలియుచున్నది. అందువలన కొంతకాలము విశ్రాంతిదీసికొనుట కువారికయిష్టము కాదని ఊహింపవచ్చును. సర్ డెంకన్ గారు అనేక సందర్భములలో చేసియుండిన గొప్పగొప్ప పనులనన్నింటిని నేను చెప్పజాలను. ఎందుకనగా, వారు రహస్యలోను పద్యాలోను, యితరప్రదేశములలోను చేసినకష్టము యిక్కడ మందువారందరికి తెలియును.

ఈసంస్థానమునకు సంబంధించిన విషయములలో సర్ డెంకన్ గారి నిష్కపటమును అమూల్యమునునగు సహాయము ఎల్లపుడును ప్రయోజనకారిగ నుండినది. ప్రయాణోత్సవపు విందులో నాప్రభువుగారి ఉపన్యాసము సర్ డెంకన్ గారి మైత్రిని, నాప్రభువుగారి ప్రేమపూర్వకమైన మెప్పును స్పష్టముగాచాటుచున్నది.

నానాసంఘములను సమానాదరముతో ప్రేమించిరక్షించు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి ఆసఫ్ జాహీ సంస్థానమునకు హైదరాబాదు ప్రధాననగరము. సర్ డెంకన్ గారు చిరకాలము రాజకీయ సేవలో గడిపిఅట్టి యీనగరమునకు బ్రిటిషు రెసిడెంటుగా పనిచేయవచ్చుట కవకాశము గల్గినందుకు వారికి గొప్ప సంతోషముగానే యుండవలెను. పాండిత్య దొరగారి కాలమునుండి హైదరాబాదుకు వచ్చిపోవు రెసిడెంట్లను నేను ఎరిగియుంటిని. వారందరు మంచిగుణములు కలవారని ప్రసిద్ధిగాంచినవారు. సర్ డెంకన్ గారు తమనుమనలో నొకరని తలచునట్లుచేసినవారిలో నొకరు. ఇచ్చటి అధికారులతోను పెద్దమనుష్యులతోను స్వయముగా సంబంధము గల్గియుండుటచేవారు పరిస్థితుల యథార్థమును కనుగొనగల్గినారు. సంస్థాన మందలి అధికారులతో వారిసంబంధములు చాలా ఆనందదాయకమై యుండెను. ఈలక్షణములకు తోడుగ వారిగొప్ప జ్ఞానము, అనుభవము, తెలివికూడుటచేవారు తమప్రభుత్వమునకును, ఈప్రభుత్వమునకును. ఈసంస్థాన ప్రజలకును తమవిధినిచేయ గల్గినారు. సంతోషస్వభావముగల వారగుటచే మేమిత్తరలో వారియందనురక్తుల మైతిమి. వారును హైదరాబాదు సంఘమధ్యమున మజపునకు రాని ప్రసిద్ధిజెందిరి. వారి ఉద్యోగకృత్యముల నేగాక వారు సంఘసేవా భారమునుకూడ ధరించియున్నారు. తమచేతికి కాలములో దరిద్రులకును నిమ్నజాతులవారికిని సంరక్షణముల నేర్పరచియున్నారు. మతపాన సంఘములను స్థాపించియు, దరిద్రులకు ఆరోగ్యకరమైన నివాసములను నిర్మింపించియు త్రాగుడువలన నష్టములను వారు తగ్గించుటకు జేసినయత్నములు మనకందరికి తెలిసినవే. వారిఉత్సాహము, వారిశ్రమయొక్క ఫలితములను అత్యల్పకాలములో చూపించినవి.

సర్ డెంకన్ గారిని హైదరాబాదునుండి పంపవలసి వచ్చినను ఒకందుకు సంతోషముగ నున్నది. ఎట్లనగా వారు ఇండియాను మరల రావలసివచ్చెను. కొన్ని నెలలలోనే వారు ఇండియాకు వచ్చెదరు. ఉద్యోగనిబంధనలవలనట్టి సర్ డెంకన్

వారు ముసలివారై వుండుటవలన విరామించుకొని వెలసియున్నను, నామట్టుకు నేను వారు ఇంకను పదిసంవత్సరములు పనిచేయుదురని ఆనేకపర్యాయములు సిక్రెట్లు కుబోయినట్లు యున్నారని తెలియచెదను.

ఈ అవకాశమున నేను హిజ్ హైనెస్ వక్రవర్తిగా రీమద్ది కీస్ దొరవారిగారికి వినయపూర్వకముగను సర్ హొరస్ గారిచే వారితో షముగా చెప్పుచున్నాను. సర్ హొరస్ గారికిని కీస్ దొరవారిగారికిని హైదరాబాదులో నుండగానే వినయులు లభించుట నాకు అధిక సంతోషము నిచ్చుచున్నది.

నాకు ఫ్రెండు ఇక్కడనుండి యున్న వారి తరుపున సర్ హొరస్ గారు కీస్ దొరవారిగారితో మన వృద్ధియున్నావే గౌరవమును తెల్పి యున్నదు ఆ విధేయతను మనమెంత చింపుచున్నామో వారితో చెప్పవలసినదిగ నేను కోరుచున్నాను.

అయ్యలారా, ఇక్కడనుండు ప్రజలందరు మన మిత్రులగు సర్ హొరస్ గారికి గౌరవము చేయుటకు ఎంత ఆతురముతో నున్నారో నాకు తెలుసును. కావున సర్ హొరస్ దొరగారితో కీస్ దొరవారిగారిని చేర్చి వారందరికిని చిరాయువును నివ్వవలెనని అని మీరు నాతోకూడ మీరందరును లేచి త్రాగవలసినది."

మహారాజాగారికి కీస్ దొరగారి ఉత్తరము

"ఇండియాలో యితరచోట్లకంటెకూడ హైదరాబాదు అని నేనెన్నియోమార్లు చెప్పియున్నాను. ఈ రాత్రి మనమనుభవించిన వంతయు ఆందుకు తార్కాణము. ఈనగరములోను ఈ సంస్థానమందంతటను అధికారులైననేమి, ఆఫీసరులైన సంఘ సంబంధములైననేమి,— అన్నిటియందును యిచటి ప్రాతనపు గొప్ప వంశములవారి చేయిగలదు.

కొన్ని సంవత్సరముల క్రింద ఇక్కడనే ఇప్పటికంటె సందర్భములలోనే నాకుముందుండిన రెసిడెంటుగారు మనకుపదేశమిచ్చినవారు మొగలాయీలలో కనపడిన దరివరించినట్లు నాకు జ్ఞాపకము. ఆమాటను నేను పూర్తిగా ఒప్పుకొనజాలను. ఎందుచేతననగా, నిజమగా వారు పూర్వపు పెద్దవంశములకును క్రొత్తగా రాబోవు పెద్దవంశములకును సంబంధము కల్పించువారు. మన కౌతుకమొసగిన మహారాజా సర్ యామీనుస్ సుల్తానత్ గారి ఆరోగ్యమునకును, దీర్ఘాయువునకును అభివృద్ధికిని త్రాగుటయందు నాతో మీరందరు కలిసెదరని నమ్ముచున్నాను. వారు సంస్థానమునకు కుడిచేయివంటివారు. ఇండియాలో ప్రాత రాజ్యములలో గాని క్రొత్త రాజ్యములలో గాని మహారాజా గారివంటి కుడిభుజ మెక్కడనులేదు. వారు చిరకాలమునుండి ఇపుడు జరుగుచున్న చిన్నలవలన కలుగనున్న మార్పులవలన ఫలింపబోవు క్రొత్త యిండియాను చూచెదరుగాక! ప్రాతవాటి స్థానములను ఆక్రమింపబోవు క్రొత్త పరిస్థితులను క్రొత్త గొప్పవారి శక్తిచే నడుపబడు క్రొత్త యిండియాను వారు చూడగలుగుదురుగా!"

స్వదేశి స్వచ్ఛమైన ఖాదిగుడ్డల కుతూహలులకు

మిగుల మంచి తరుణము, చౌకసమయము

గత సంవత్సరముకంటె ఈ సంవత్సరము నూటికి ౩౧/౦ నుంచి ౩౭॥/౦ తగ్గు వెలగల నూలు పంచలు వంటివి ముఖ్యముగా. దేశాల పనివాండ్రు సిద్ధముచేసిన అన్ని విధముల ఖాదిబట్టలు ఈ దిగువ విలాసమున దొరకగలవు.

ఇ. యస్. ప.

ఖాదీ వస్త్రాలయము

రెసిడెన్సీ గడియారం చౌరస్తా,
హైదరాబాదు (దక్కన్).

జమ్ములో 3 మసీదులు కొల్లుబాట

జమ్మలో మీర్పురమువద్ద మతకలహము పుట్టినట్లును మూడు మసీదులు కాల్చివేయబడినట్లును వార్త వచ్చినది. సేనలు పంపబడుచున్నవి. వచ్చినవార్తలు ఒకేరకముగలేవు. ఒకమసీదులో చిచ్చుపడినట్లును హిందూ మహమ్మదీయులు దానిని చల్లార్పబోగా తగవువచ్చినట్లును తెలియుచున్నది. మీర్పురపు వజీరుగారు పరిస్థితులు ప్రమాదకరముగ లేవని చెప్పుచున్నారు.

మహాత్ముని ఆరోగ్యము

గాంధిమహాత్మునికి పండ్లుపాలు కలిసిన ఆహారము గిట్టుచున్నట్లున్నది. వారి ఆరోగ్యము గతసోమవారమునుండి వృద్ధిజెందుచునేయున్నది. బుధవారమునాడు వారు ౯౩ పౌనులుతూగిరి. గురువారమునాడు ఉదయము వారు కఱ్ఱపట్టుకొని నడువగల్గిరి. అయినను ప్రమాదము రానీయకుండ సేవకులు కనిపెట్టుకొనియే యున్నారు. సగము శిక్ష అనుభవించిన కాంగ్రెసు ఖైదీలు విడుదల చేయబడవచ్చును. కలకత్తాలో ౨ స్త్రీలును ౨ యువకులును రాజకీయాందోళకులని ఆరెస్టుచేయబడిరి.

అమావాస్య సెలవుకై గుమాస్తాలసమ్మె

పూర్వమువలె అమావాస్య సెలవియులేదని ఈపాము యాబజారులోని బట్టలదుకాణముల గుమాస్తాలందరు ఒకటిగా తీర్మానించుకొని నిన్న సమ్మెకట్టిరి. యజమానులు ఆవిషయమాలోచించెదమనియు పనిలో చేరవలసినదనియు గుమాస్తాలను కోరిరి. (అని ఒకవిలేఖరి)

జూను ౧౫ నాడు ఖైరతాబాదు కల్లుదుకాణములో అహమ్మదుబీ అను వేశ్యను బల్లెముతో పొడిచెనని తెలిసి పోలీసులు షేకుజమాలును ఆరెస్టుచేసిరి.

ఆక్షేపణలు వచ్చిన విషయములు రాబోవుసంచికలో ప్రకటింపబడును.

H. E. H. The Nizam's State Railway

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

ఇప్పుడు ఈ రైల్వేమీద నెం ౨౬ దిగువ ప్యాసెంజరుతోను నెం ౩౫ ఎగువ ప్యాసెంజరుతోను చేర్చబడి సికిందరాబాదు బెంగుళూరు నగరములకు మధ్య నడచునట్టియు, యం. అండు యస్. యం. రైల్వేమీద వాడీ ప్యాసెంజరుతోను బెంగుళూరు మెయిలుతోను చేర్చబడినడుచునట్టియు త్రూసర్వీసు మొదటిరెండవ తరగతి కాంపోజిట్ బోగీలు ౧౯౩౩జులై ౧వ తేది శనివారమునుండి మానివేయబడును. పదీహామిమ్ము ఈ రైలుబండ్లలోనే చేర్చబడి సామానులకు వలయు ఏర్పాట్లతో మూడవతరగతి బోగీమాత్రము ప్రతిరోజును సికిందరాబాదు బెంగుళూరునగరములకు మధ్య నడచును.

సికిందరాబాదు,
౧౯౩౩ జూను ౨౧

(ఆజ్ఞచేత)
చీఫ్ట్రాన్సుపొర్టెంటెండెంటు
అండు చీఫ్ కమర్షల్
మేనేజరు

వల్లభూరి ప్రజల నివేదనము

కరీంనగర విశేషములు

(ఒక విలేఖరి)

కరీంనగరము ౧౧-౮-౪౯

కాలమానము

మృగశిరాకార్తె ప్రవేశంతో కాలము చల్లబడినది. వానలు [illegible] కురిసెను. [illegible] పెద్ద గాలి [illegible] వచ్చినది. చాలా చెట్లు పడిపోయినవి. కాని యెవరికిని యేమియు అపాయము కలుగలేదు. ఒకటిరెండు అమరాయి నుండి యిచ్చట వాలుగ [illegible] (తౌకిస్తు) మొదలైనవి. రైతులు [illegible] పంటలు పండుతూవున్నారు. ధరలు యింకా [illegible] వున్నవి.

శ్రీ ఉస్మానియా ఆంధ్రభాషా నిలయము

ఈ గ్రంథాలయమునకు ప్రస్తుతము ఆబ్కారి మహాసలు [illegible] కార్యదర్శిగా నున్నారు. [illegible] నెలల క్రిందట జరిగిన ఎన్నికలలో వీరు ఎన్నుకొనబడినారు. అప్పటినుంచియు వీరు గ్రంథాలయాభివృద్ధి కొరకు యెంతయో శ్రద్ధతో పనిచేయుచున్నారు. [illegible] గ్రంథాలయ [illegible] ప్రకాశిక మాసపత్రిక, గోలకొండ, [illegible] హిందూస్థాన్ [illegible] వచ్చుచున్నవి. [illegible] గ్రంథాలయములో [illegible] పుస్తకములు కలవు. [illegible] కొన్ని [illegible] కృష్ణమాచార్యులుగారు [illegible] చేయుచున్నారు. [illegible] కార్యదర్శికి సహాయము చేయుచున్నారు. వీరు యువకులు, ఉత్సాహము కలవారు. కాని యీ గ్రంథాలయమైనను స్థానికుల ఆదరణలేనిది వృద్ధిగాంచలేదు. ఉద్యోగులు యీ ఊరిలో వుండి [illegible] వారు కావున భాషానిలయ సభ్యులు సాధ్యమైనంతవరకు స్థానికులకు క్రినితో సంబంధము కల్పించుటకు ప్రయత్నించుదురు గాక. ఈసందర్భమున ఒకటి రెండు విషయములు చెప్పవలసియున్నది. గ్రంథాలయము దినదినముగా వృద్ధిగాంచుటకు ముఖ్యముగా ఆబ్కారి ఉద్యోగుల శ్రద్ధయే కారణమని చెప్పకతప్పదు. ప్రస్తుతము ఆబ్కారి ఉద్యోగియే కార్యదర్శి అయినది మన గ్రంథాలయము వృద్ధికి రాగలదని నమ్మవచ్చును. పాతబాకీలు చాలాకాలము వసూలైనప్పటికిని కొంత బాకీ వసూలు చేయవలసియున్నది. ఈ గ్రంథాలయమునకు యిదివరలో కొంతకాలమువరకు కార్యదర్శిగా పనిచేసిన శివనారాయణ (మునిమ్) గారు గ్రంథాలయమునకు చేర ప్రదర్శించిన రామాశీలల [illegible] కొంత పైకము యివ్వవలసినదియున్నదని తెలియుచున్నది. పైకము వసూలై చాలకాలమైనప్పటికి నేటివరకు గ్రంథాలయాధిపతులకు కొన్న దయిప్పటికైనను అమొత్తము చెల్లించుగా గ్రంథాలయమునకు ముట్టగలదని సభ్యులు నమ్ముచున్నారు. ఉన్న [illegible] జరిగిన ఆయుర్వేదము [illegible] పుస్తకములకొరకు ఒకబీరువా అవసరము. పుస్తకములు [illegible] చెల్లవలసి [illegible] యున్నది. పుస్తకములు [illegible] శ్రద్ధ వహించవలసియున్నది. ఈ గ్రామములో ఆంధ్రవిద్యార్థులు చాలమంది కలరు. కాని గ్రంథాలయ సభ్యులైనవారిని ప్రేక్షకులుగా చేర్చవలెను. పాలక వర్గము యీ విషయములో కృషి సలుపవలసియున్నది. విద్యార్థులకు [illegible] కరీంనగరాలో [illegible] భవనములో ఖాళీగానున్న స్థలములో [illegible] నెలకొల్పిన విద్యార్థులు గ్రంథాలయ సభ్యులగుట [illegible] చూపవచ్చును. ఈ విషయము గ్రంథాలయ సభ్యులాలోచించెదరుగాక. ఇదియును గాక యిన్ని [illegible] యుండి మొకటే యున్నం మన చాలా గర్హణీయముగా యున్నది. అక్కడివిద్యార్థులు [illegible] వాడికి యిక్కడివిద్యార్థులు అక్కడికి సామాన్యముగా [illegible] పోవుచుండవలెను. యీలాటి కష్టములను తొలగించుటకు యీ గ్రంథాలయ నామమును మార్చవలెనని [illegible] సభ్యులాలోచించుచున్నారు.

ఉస్మానియా పాఠశాల [illegible]

[illegible] సంవత్సరము క్రింద [illegible] సంస్కృత [illegible] కేవలము [illegible], పెన్సిళ్లు, [illegible] అమ్ముచున్నవి. [illegible] ఒకటికి [illegible] తీసుకొనుటకు వీలులేదు. ఇప్పటివరకు వసూలైన మొత్తము ౯౦౦ రూపాయలు. [illegible] తీసుకొనుచున్నది. [illegible] విషయము చెప్పినప్పుడు పి. వి. శాస్త్రి, [illegible] చేయవలయును. [illegible] కలవారు [illegible] తీసుకొనవలెను [illegible] సరుకులు చాల నష్టముగా [illegible] తెలుగు [illegible] విషయమై ప్రచారము చేయవలసియున్నది. ఇప్పటి యువకులు విద్యార్థులు [illegible] చేయుదురుగాక. దేశీయ పత్రికలను ప్రోత్సహించుట [illegible] రాజ్యము చాల వెనుకబడియున్నదనుటకు [illegible] తెలియుచున్నది. కావున స్థానికులు [illegible] యీ [illegible] దానిని తాము బాగుచేసుకొందురుగాక.

ఎమ్మాజీపురము

(ఒక విలేఖరి)

హరిజనులకు నీటిసౌకర్యము

ఇచటి హరిజన సోదరులకు నీటి సౌకర్యము లేక చాలా యిబ్బంది కలుగుచున్నది. కాని, [illegible] హరిజనసోదరుల [illegible] ప్రయత్నించుచున్నారు. [illegible] సఫలమగునుగాక.

గ్రామ పారిశుధ్యము

గ్రామము [illegible] పదునైదు సంవత్సరముల క్రిందట [illegible] [illegible] సంవత్సరములనుండి [illegible] గ్రామ [illegible] రాబడి [illegible] గ్రామమునకు [illegible] ప్రజల [illegible] కలదు. [illegible] నెలకు ౧/- [illegible] చేయలేదు.

హనుమకొండ

(స్వకీయ విలేఖరి)

దొంగల భయము

[illegible] యీనడుమ కొన్ని దినములనుండి ఒంటరి దొంగలవలన భయము నుండి ఇప్పటి ప్రజలు భీతావహులై యుండవలసి వచ్చినది.

[illegible] దొంగలు [illegible] ఇండ్లలో ప్రవేశించి [illegible] దొంగలవిలయు వచ్చిరని పోలీసువారికి ఫిర్యాదులు వచ్చుచున్నవి. ఇట్టి హాదావడి [illegible] హనుమకొండ పట్టణములలో మిక్కిలి ప్రజలుండుటచే పోలీసువారికిగాని ప్రజలకుగాని రాత్రులు సరిగాని నిద్రపోవుటలేకున్నది. ఈమధ్య దొంగయొక్క [illegible] పట్టుకొనబోగా [illegible] పోలీసు [illegible] అతనిని [illegible] పోలీసువారు సివిల్ హాస్పిటల్లో చికిత్స చేయించుచున్నారు.

దొంగలు కొందరు [illegible] చెప్పుచున్నారు. ఇట్టి హాదావడి రోజులలో తిరుగబోతులు, త్రాగుబోతులు, [illegible] రాత్రులు సంచారము చేయుట కలవాటుపడినవారికి చిక్కులలో పడుటకేమి ఆశ్చర్యము లేదు గదా!

ఉస్మానియా కళాశాల

ఈసంవత్సరము స్కూల్ ఫైనల్ తరగతిలో పరీక్షకు కూర్చుండిన విద్యార్థులు మాత్రమే కృతార్థులైరి. అందులో [illegible] రెండవతరగతిలో ఉత్తీర్ణులైరి. వరంగల్ హైస్కూలులోని తెలుగు పండితులైన బి. శ్రీనివాసరావు గారు [illegible] తాలూకా [illegible] నజారత్ పై [illegible] వేయబడినారు. వారి స్థానమున [illegible] తెలుగు రానివారు తీసికొనబడినారని తెలియుచున్నది. ఉస్మానియా కళాశాలలో సీనియర్ తెలుగు పండితులుగానున్న మహారాజశ్రీ కొండలరావుగారి స్థానమున శ్రీయుత [illegible] శ్రీనివాసరావు (ఎం. ఏ.) గారిని నియోగింపబడినారు. [illegible] శ్రీనివాసరావుగారి కిప్పుడు ఇచ్చుటకు కళాశాలాధ్యక్షులు ఒప్పుకొనలేదట. ఆయన [illegible] మరియొక పండితుని నియోగింప కళాశాలాధ్యక్షుల [illegible] ఉస్మానియా కళాశాలలో పలువురు తెలుగు పండితులున్నారనుకొనుడు. ఇది ఆంధ్రుల కదృష్టమే.

[illegible]

మున్సిఫ్ కోర్టులో మ. రా. శ్రీ టి. [illegible] (ఎం.ఏ) గారికి [illegible] పండితులైన (B.A.L.T.) [illegible] శ్రీ [illegible] మున్సిఫ్ [illegible] శ్రీయుత [illegible] ఒక [illegible] ఆకస్మికముగా [illegible] వార్త [illegible]

[illegible]

ఇక్కడ [illegible] దినములనుండి విస్తారముగా వర్షము కురియుచున్నది. [illegible] ఉన్నది.

[illegible] కన్న [illegible]

హనుమదాలయమునకు హరిజనులు

(ఒక విలేఖరి)

ఉచ్చంపేట (నిజాంసాగర్)

ఈ గ్రామమున జీర్ణమైయున్న హనుమదాలయమును [illegible] మాసమంతయు గ్రామాధికారులు గ్రామజనులు కలిసి సహస్ర నామార్చనలు [illegible] జరిపించిరి. పుర ప్రముఖులు ఈ అవకాశమును వదలక అస్పృశ్యతా నివారణ ప్రయత్నమునకు అంకురము వేయదలచిరి. అమావాస్య నాడు [illegible] ఆలయమునకుపోయి పూజచేసిరి. ఆ [illegible] ఆ సమయమున ఆలయమునకు వెళ్లి హనుమంతునికి ప్రణమిల్లిరి. ఆ సమయమున హరిజనులు తమ దురభ్యాసములను మాని భవిష్యత్తునందు [illegible] ఒట్టుపెట్టుకొనిరి. ఈ సంస్కార ప్రయత్నమునకు హరిజన సేవాసంఘము యొక్క కృషి ప్రశంసనీయము.

పులుల ఉపద్రవము

గతవారము మెదకులోని కంగూరు, పంచాపురము గ్రామములలో మూడు పులులు కనబడినవనియు, ఒకపులిచే కఱవబడిన యొక [illegible] మెదకు ఆసుపత్రిలో చేర్చుకొనబడిన వెంటనే చనిపోయెననియు తెలియుచున్నది.

హన్మకొండ దొంగలకథ

ఈమధ్య హన్మకొండలో దొంగలబాధ ఎక్కువైనట్లు తెలుపబడినది. జూను ౯ నాడు [illegible] హన్మకొండ టెలిఫోను ఆఫీసుకు వెళ్లి బెజవాడ, [illegible] టెలిఫోను సంబంధము పెట్టవలసినదిగ కోరెను. అట్టిదేదియు లేదని అచట పనివాడు జవాబిచ్చెను. కాని [illegible] అనుమానము పుట్టించుటకు [illegible] టెలిఫోను ఆపరేటరు సందేహించి వెంటనే విషయమును టెలిఫోను ఇన్స్పెక్టరుకు తెలియజేసెను. అయితే యిన్స్పెక్టరు వచ్చువరకు దొంగలు పారిపోయిరి. ఇన్స్పెక్టరు [illegible] హనుమకొండ, మట్వాడా సబ్ఇన్స్పెక్టరుకు తెలియజేసెను. ఆ సబిన్స్పెక్టరు వచ్చి సమీపమునందున్న ఒక [illegible] వెదకిరి. ఎవరును దొరకలేదు. పోలీసువారు మెలకువతో [illegible] [illegible]

న్యాయస్థాన వార్తలు

(ఒక విలేఖరి)

ఖమ్మము మున్సిఫ్; ముష్టికుంట్ల [illegible]

(౧)

ముష్టికుంట్ల గ్రామములో [illegible] జరిగిన [illegible] కేసు పూర్తి అయినది. ఇట్టి కేసు విచారణ [illegible] ఈ కేసులో [illegible] నిందితుల పక్షమున వాదింప [illegible] తీర్పు చెప్పిరి. [illegible] నిందితులకైన ఫౌజ్దారి [illegible] జమానతు [illegible] ఈ విషయములో పోలీసువారు చర్య ఆరంభించినారు.

నిందితుల పక్షమున అపీలు జరిగినది. శ్రీయుత [illegible] రంగరావు హైకోర్టు వకీలుగారు హనుమకొండలో నిందితుల పక్షమున పనిచేయుచున్నారు. ఈ కేసులో అయిన తీర్పు పత్రికా ముఖమున ప్రకటింపబడగలదు.

వైరా ఊరేగింపు కేసు

(౨)

వైరా గ్రామములో మత సంబంధమైన ఊరేగింపు [illegible] జరుపబడినదని పోలీసువారు చేసిన కేసులో [illegible] సాక్షి ఉన్నది. ఈ కేసులో కూడ ముష్టికుంట్ల కేసులోవలెనే నిందితుల పక్షమున ఆక్షేపణ చేయుటకు అవకాశము గలదు. దీని తీర్మానము ఏవిధముగా జరుగునో ముందుగాని తెలియదు.

చెన్నూరు రామభజన అప్పీలు

మధిర మున్సిఫీలో తీర్మానింపబడిన చెన్నూరు రామభజనకేసులో అపీలు దాఖలు కానున్నదని తెలియుచున్నది.

దామరగిద్ద

(విలేఖరి)

ఈ గ్రామము [illegible] తాలూకాలోనిది. ఇప్పటి ౧౦౫ ఇండ్లు ఉన్నవని సర్కారు కాగితములలో కలదు. జనసంఖ్య దాదాపు ౫౦౦ మంది కలరు. ఇచ్చటివారు విశేషముగా వ్యవసాయకులు. కోమటియిండ్లు యిచ్చట మూడుకలవు. వీరైన గొప్పస్థితి కలవారు కారు.

కరణము పటేల్లు

ఇక్కడి కరణము బ్రాహ్మణుడు అనగా వ్యాపారి. పటేలుపట్వారులు రెండు ఒకరిద్దరు గారివి. ఏమి కారణమునో గాని ఈ గ్రామప్రజలు కోమట్లు చాలబాధల పడుచున్నారు. పటేలుగారు చాలా కాఠిన్యము చేయుచున్నారని [illegible] ప్రజలు తమ కష్టములను తెలుపుకొనుటకు [illegible] గారికి విన్నపము వ్రాసికొనిరి. [illegible] విచారణ చేయవలసినదని [illegible] తాలూకాదారుగారికి హుకుము వచ్చినది. కాని ఇంకను విచారణ విషయములో ఏమియు జరిగినట్లు కనుపడదు. తాలూకాదారుగారికి [illegible] ఎప్పుడు వచ్చునో తెలియదు.

కోమట్ల వర్ష చిట్టీలు

ఈ గ్రామమునందలి సాహుకారులనేక చిట్టీలు కట్టుటకు [illegible] ఈ చిట్టీలను పటేలుగారో పట్వారీగారో వ్రాయుచుందురు. కోమటి [illegible] ఇట్టి [illegible] చిట్టీలలో [illegible] ఈవిధముగా ౨౫ సాహుకారుల [illegible] చిట్టీలకట్టు [illegible] అవసరమైన పక్షమున అధికారులకు చూపించగలను.

[illegible]

[illegible]

"వశీకర లేహ్యమా ?"

హార కాంతి లన్నైన లొంగదీయును.



అరగంటలో వీర్యమును గట్టిపరచును సింహముతో పోరాడుదునన్న బలమొసంగును. రక్తమును శుభ్రపరచును. పురుషులకును ఉల్లాసమును కలిగించును. సుఖజాడ్యములు చేరనీయక ఆటంకపరచును. మహారణ్యములలో నివసించు యోగీశ్వరులచే గ్రహింపబడిన చిన్నచిటిక హిమాలయ పర్వతవనమూలికలు, అంబరు, శిలాజిత్తు, కస్తూరి, బంగారం మొదలయిన అనేక వస్తువులచే సిద్ధపరిచితిమి. రసవిషగంధకాదులు చేరియుండలేదు. ప్రాణమునకు రక్తమే ఆధారము. అదిచెడిన అనేకరోగములకు కారణమగును. స్త్రీపురుషులువాడి, దీనిలోనున్న మహాప్రభావమును ఆదరింతురుగాక. ఎక్కువగా వర్ణించుట అనవసరము. గుణములేనియెడల వారిడబ్బు వాపసుచేతుము, క్యాటలాగు ఇనాం. ౩౦ రోజులకు తు ౩౦ లు డబ్బిరు ౩ లు. పథ్యములేదు. ౨ డబ్బిలకైన పోస్టేజి ఉచితము. సెగరోగమునకు ఇన్జెక్షన్‌టాబ్లెట్లు, ౩౦ రూ ౨-౦-౦ ఏనాటిరోగమైన బాగుపడును.

డాక్టరు ఏ. ఎస్. మూర్తి అండుకో, చికాకోల్, (గంజాంజిల్లా)

దిగంబర యోగీ మహాత్మునిచే కనిపెట్టబడినది !!!

భారతీయులకు మంచితరుణము !

మించిన విచారించకపోరు !!

లోకప్రఖ్యాతివడసిన బంగారు మంత్రకవచములు.

భూమండలమున యెందరో మహాపురుషులు కలరని నిర్ధారణకు మాకవచమొక నిదర్శనముగా దిగంబర యోగిపుంగవుని మహామంత్రములచే యెవరి కోరికలు కొనసాగవు! సందేహమున్నవారికి యీసమయము దాటిపోయిన కొనక విచారించుట వింతగాదు. బ్రహ్మరాక్షసులు, శాకినీ, ఢాకినీ, బాలారిష్టములు ఈకవచము ధరించిన పారిపోవును. గొడ్డురాండ్రకు సంతానమును, బీదలకు ధనమును, నిరుద్యోగులకు సదుద్యోగమును విద్యార్థులకు తెలివితేటలును, విటకాండ్రకు వశీకరణమును, వేశ్యలకు నారోగ్యమును, రాజులకు జయము, అనారోగ్యులకు నారోగ్యమును చేకూర్చుననుటకు సందేహింప నవసరములేదు. కోరికలను ప్రసాదించుటలో కల్పవృక్షమును మించును. వేలకొలది యోగ్యతాపత్రములు మావద్దకలవు ప్రచురించుటకు మానవులలో యెట్టిశక్తియైనను గలదని పురాణములు శోధించువారికి తెలియకపోదు. త్రిశంకుని విశ్వామిత్రుడు మహామంత్రశక్తిచే స్వర్గమునకు బంపకలిగెను. విశ్వామిత్రుడు మానవుడని యెల్లరెరింగిన విషయమే. యీసమయము మించిపోయినచో దొరుకుట అసాధ్యము.

మేలు బంగారు హన్‌మాన్ కవచము ఖరీదు రూ ౫-౦-౦ వెండిది ౩-౦-౦

డిటో రాగిది ౨-౮-౦

ప్రసిద్ధి రామకవచము (స్పెషల్) బంగారుది స్పెషలుఫలప్రదము ౮-౦-౦

పండిట్ ఆర్యవైశ్యాశ్రమము, నాగావళీవద్ద

చికాకోల్ సిటీ (గంజాం జిల్లా)

G No N 45

Reg No. M. 2185

(STAMP)

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy